



EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM www.suryaa.com

మంగళవారం 22-07-2025 పేజీలు: 02





## హరిహర వీర మల్లు ప్రత్యేక షోలు, టికెట్ల ధరల పెంపునకు సర్కార్ ఓకే

పవన్ కల్యాణ్ మోస్ట్ అవైటెడ్ మూవీ హరిహర వీర మల్లు ప్రత్యేక షోలకు, టికెట్ల ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ నెల 24న సినిమా విడుదల కావాల్సి ఉండగా, ఒక రోజు ముందుగానే అంటే బుధవారం (జూలై 23) పేయిడ్ ప్రీమియర్‌కు ఓకే చెప్పింది. అదేవిధంగా జూలై 24 నుంచి 27 వరకు ఐదు షోలు వేసుకునేందుకు కూడా అనుమతించింది. బుధవారం రాత్రి 9 గంటలకు ప్రీమియర్ షో వేయనున్నారు. దీనికి టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. అదనంగా జీఎస్టీ వసూలు చేయనున్నారు. ఆ తర్వాత నుంచి షోలకు మల్టీప్లెక్స్‌లలో టికెట్ రేటుకు అదనంగా రూ.200, సింగిల్ స్క్రీన్లలో టికెట్ రేట్లకు అదనంగా రూ.150 పెంచుకునేందుకు అనుమతులు ఇచ్చింది. దీంతో మల్టీప్లెక్స్‌లలో రూ.531, సింగిల్ థియేటర్లలో రూ.354 ఉండనుంది. ఇక జూలై 28 నుంచి ఆగష్టు 2 వరకు సింగిల్ స్క్రీన్లలో టికెట్‌పై అదనంగా రూ.106, మల్టీప్లెక్సులలో టికెట్‌పై అదనంగా రూ.150 పెంచుకోవచ్చు.



# ఆడవాళ్లకు నెలకు రూ.1500 ఇవ్వాలంటే

# ఆంధ్రానే అమ్మాలి

### ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

ఆంధ్రప్రదేశ్‌లో ఆ పథకాన్ని అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాలి అంటూ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం గుర్రంపాలెంతో పాటుగా విజయనగరం జిల్లా కొత్తవలస మండలం మంగళపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. అచ్చెన్నాయుడు స్వయంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అయితే మంగళపాలెంలో నిర్వహించిన బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ కింద ఇచ్చిన హామీలలో అన్నీ అమలు చేశామన్నారు. కానీ ఒక్క పథకం మాత్రం మిగిలిపోతుందని.. అది ఆడవాళ్లకు నెలకు రూ.1500 ఆడబిడ్డ నిధి పథకం అన్నారు.. అది చెయ్యాలంటే ఆంధ్రాను అమ్మాలని.. దీనిపై ఇంకా ఆలోచన చేస్తున్నామన్నారు. అంటే ఈ పథకం అమలు చేయడానికి అంత డబ్బు అవసరం ఉంటుందన్నారు. అందుకే ఈ ఫథకాన్ని ఏమి చేయాలి, ఎలా ఆ పథకం అమలు చేయాలి అని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని అచ్చెన్నాయుడు చెప్పకొచ్చారు. అయితే మంత్రి మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. సూర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన ఈ పథకం గురించి అచ్చెన్నాయుడు ఇలా మాట్లాడటం చర్చనీయాశంమైంది. మరి ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా స్పందిస్తారన్నది చూడాలి.ఆ పథకాన్ని అమలు చేయాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాలి.. ఏపీ మంత్రి వ్యాఖ్యలు ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన పథకం అమలుపై స్పందిస్తూ.. మహిళలకు నెలకు రూ.1500 ఆర్థిక సహాయం అందించే ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక్కటే మిగిలి ఉందని, దీనిపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

హైలైట్: ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ కింద ఇచ్చిన హామీలలో అన్నీ అమలు చేశామన్నారు. కానీ ఒక్క పథకం మాత్రం మిగిలిపోతుందని.. అది ఆడవాళ్లకు నెలకు రూ.1500 ఆడబిడ్డ నిధి పథకం అన్నారు.. అది చెయ్యాలంటే ఆంధ్రాను అమ్మాలని.. దీనిపై ఇంకా ఆలోచన చేస్తున్నామన్నారు. అంటే ఈ పథకం అమలు చేయడానికి అంత డబ్బు అవసరం ఉంటుందన్నారు. అందుకే ఈ ఫథకాన్ని ఏమి చేయాలి, ఎలా ఆ పథకం అమలు చేయాలి అని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని అచ్చెన్నాయుడు చెప్పకొచ్చారు. అయితే మంత్రి మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. సూర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన ఈ పథకం గురించి అచ్చెన్నాయుడు ఇలా మాట్లాడటం చర్చనీయాశంమైంది. మరి ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. 2024 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదని ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే.. వారి చెంప పగలగొట్టాలని అదే సభలో మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

సీఎంగా జగన్ వంటి వ్యక్తి మళ్లీ రాకుండా చూడాలని.. జగన్‌లాంటి భూతాన్ని 100 అడుగులు గొయ్యితీసి కప్పేయాలి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భూతం మళ్లీ వస్తే ప్రజలు నష్టపోతారని.. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పాలన అందిస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వానికి మద్దతివ్వాలని కోరారు.. ఒకవేళ ఎవరైనా తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.



## దేశ రాజధానిలో కంపించిన భూమి..!

మంగళవారం ఢిల్లీ-ఎన్‌సిఆర్ అంతటా భూ ప్రకంపనలు సంభవించాయి. ఎటువంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు ఇప్పటికైతే సమాచారం లేదు. ఉదయం 6 గంటలకు 3.2 తీవ్రతతో భూకంపం నమోదైందని, ఫరీదాబాద్ దాని కేంద్రంగా ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. భూకంపం లోతు అక్షాంశం వద్ద 5 కి.మీ దిగువన, ఉత్తరం వైపు 28.29 డిగ్రీలు, తూర్పు రేఖాంశం వైపు 72.21 డిగ్రీల వద్ద ఉందని వెల్లడించింది. భూకంపానికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



## భర్తను చంపి టైల్స్ కింద పాతిపెట్టిన భార్య

అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భార్య భర్తను చంపి టైల్స్ కింద పాతిపెట్టిన ఘటన మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే..పోలీసుల కథనం ప్రకారం- - - పాల్ఘర్ జిల్లాకు చెందిన విజయ్ చవాన్ (35), భార్య కోమల్(28) తో కలిసి ఉంటున్నాడు. ఇతను నలసోపెరా ఈస్ట్ లోని గడ్డపడాలో నివాసం ఉంటుండుగా గత 15 రోజులుగా కనిపించకుండా పోయాడు. విజయ్ కోసం కుటుంబ సభ్యులు బంధువుల ఊర్లో, చుట్టు ప్రక్కల గ్రామాలలో వెతుకుతూ ఉన్నారు. సోమవారం జులై 21న విజయ్ తమ్ముడు విజయ్ ఇంటికి వెళ్లాడు. ఇంట్లోని ఫ్లోర్ టైల్స్ లలో రెండు కొంచెం తేడాగా కనిపించడంతో అనుమానంతో టైల్స్ ను తొలగించి చూశాడు. టైల్స్ కింద దుర్వాసన వస్తుండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు వచ్చి చూడగా టైల్స్ కింద మృతదేహం బయట పడింది. దీంతో పోలీసులు విజయ్ ను భార్యే హత్య చేసి పాతిపెట్టినట్లు నిర్ధారించారు. కాగా రెండు రోజుల క్రితమే విజయ్ భార్య కోమల్ ఓ యువకుడితో పారిపోయింది. కోమల్ కు యువకుడి మధ్య వివాహేతర సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం వెతకటం ప్రారంభించారు.




## 'కన్నప్ప' OTT విడుదల తేదీపై లేటెస్ట్ బజ్

ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన 'కన్నప్ప' జూన్ 27, 2025 బహుళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల అయ్యింది. ఈ సినిమాలో మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. చిత్రం యొక్క ప్రచార దశలో విష్ణు విడుదలకు ముందు స్ట్రీమింగ్ హక్కులను విక్రయించడాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు వెల్లడించాడు. బదులుగా, అతను సినిమా నటనను అంచనా వేసిన తరువాత ప్లాట్‌ఫారమ్‌లతో చర్చలు జరపడానికి ఎంచుకున్నాడు. ఈ సినిమా యొక్క డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ని అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఇప్పుడు, కన్నప్ప జూలై 25, 2025న అమెజాన్ ప్రైమ్ వీడియోలో కన్నప్ప ప్రీమియర్ చేయబోతున్నట్లు బలమైన నివేదికలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ అధికారిక నిర్ధారణ ఇంకా రావలిసి ఉంది. ఈ సినిమాలో మోహన్ బాబు, ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కజల్ అగర్వాల్, శరాత్ కుమార్, ప్రీతి ముకుందన్ మరియు మధుబాల కీలక పాత్రలలో నటిస్తున్నారు. లక్ష్మి ప్రసన్న పిక్చర్స్ పతాకంలో మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్ర సంగీతాన్ని స్టీఫెన్ దేవాస్సీ మరియు మణి శర్మ స్వరపరిచారు. ఈ సినిమాను విష్ణు మంచు తన అవా ఎంటర్టైన్మెంట్ కింద మరియు 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లు పై నిర్మించారు.

## నన్ను టార్గెట్‌గా చేసుకుని దాడి చేశారు



తనను టార్గెట్‌గా చేసుకుని దాడి చేశారని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. సోమవారం అడ్డగుట్టలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదివారం రాత్రి మాణికేశ్వర్‌నగర్ బస్తీలో ఫలహారబండి ఊరేగింపులో పాల్గొనేందుకు వెళ్తున్న తనపై 10 ద్విచక్రవాహనాలపై వచ్చిన 30 మంది దాడికి యత్నించారని తెలిపారు. సినీ ఫక్కీలో తమ వాహనాలను వెంబడించారని తెలిపారు. లైట్లు, సీసీ కెమెరాలు లేని చోట తమ వాహనాలు, గన్‌మన్‌పై దాడి చేశారని వివరించారు. హత్యలు, నేరాలు చేసే వ్యక్తులకు భయపడేవాడిని కాదని, నేర చరిత్రగల వ్యక్తితో తనకు ముప్పు ఉందని, అతడిపై చర్యలు తీసుకోవాలని ఉత్తర మండలం డీసీపీ రష్మీ పెరుమాళ్‌కు విజ్ఞప్తి చేశారు. దాడి ఘటనపై పోలీసులకు మంగళవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని డీసీపీకి చెప్పానని ఎమ్మెల్యే తెలిపారు.



## పాగల్‌గాళ్లను చేస్తున్న పాయల్

RX100 మూవీ హీరోయిన్ మరోసారి తన పరువాలు చూపిస్తూ సోషల్ మీడియాలో కుర్రవాళ్ల చూపులకు వల విసురుతోంది. ఫస్ట్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈముద్దుగుమ్మ తర్వాత చకిలపడింది.నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో కుర్రాళ్ల హృదయాల్ని గెలుచుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తన క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ కుర్రాళ్ల హార్ట్ బ్లాస్టర్ చేస్తోంది. పాయల్ రాజ్‌పూజ్ కి టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చినప్పటికి సక్సెస్ మాత్రం దరిదాపుల్లోకి కూడా రావడం లేదు.అందుకే సోషల్ మీడియాని అడ్డాగా మార్చుకొని అందాలను ఎర వేస్తోంది. తన హాట్ హాట్ సొగసులు చూపిస్తూ ఫోటోలకు బోల్డ్ లుక్స్‌తో పోజులిచ్చింది. రీసెంట్‌గా ఐరన్ చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ బ్యూటిఫుల్ స్మైల్, కలర్ ఫుల్ డ్రెస్సులో అదరగొట్టింది.హీరోయిన్‌కి ఉండాల్సిన అన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికి ఫస్ట్ సినిమాలో నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయడం వల్లే ఏమో ఆమెను అలాంటి పాత్రలకే పరిమితం చేశారు డైరెక్టర్లు. ఇక కుర్రవాళ్లు కూడా ఆమెను అలాగే అందాలు ఆరబోసే పాత్రల్లో కనిపిస్తేనే చూడాలని ముచ్చటపడుతున్నారు

# సరికొత్త దారిలో సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం, పాలనపై పట్టుసాధించేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త దారిలో వెళ్తున్నారు. జిల్లా కలెక్టర్‌ల నుంచి రోజువారీ వర్క్ రిపోర్ట్ అడుగుతున్నారు. వర్షాలు కురుస్తున్న వేళ పరిపాలన, జనజీవన ఇబ్బందులపై సర్కార్ దృష్టి సారించింది. వానలు, సీజనల్ వ్యాధులు, నీళ్లను ఒడిసిపట్టుకొని అవసరం మేర వినియోగించుకోవడం, యూరియా నిల్వలు, రేషన్ కార్డుల పంపిణీపై కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. సీఎంఓ నుంచి కలెక్టర్ల పనితీరుపై రోజువారీ మానిటరింగ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలి.. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని.. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు.

అప్పటివరకు రేషన్‌కార్డుల పంపిణీ ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలని ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు,



అధికారులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



## ఉప రాష్ట్రపతి ధన్‌కర్ రాజీనామా

ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీష్ ధన్‌కర్ సోమవారం రాత్రి తమ పదవికి రాజీనామా చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ఆరంభం రోజునే ఆయన రాజీనామా కలకలం రేపింది. తొలిరోజు సెషన్‌కు సారధ్యం వహించిన తరువాత కొద్ది సేపటికి ఆయన రాజీనామా ప్రకటన వెలువడింది. రాష్ట్రపతి కార్యాలయానికి ఆయన రాజీనామా లేఖ పంపించారు. 74 సంవత్సరాల ధన్‌కర్ తన అనారోగ్య సమస్యల వల్ల రాజీనామా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన ఉప రాష్ట్రపతిగా 2022 నుంచి పదవిలో ఉన్నారు. రాజ్యాంగ అధికరణ 67 ఎ మేరకు ఆయన రాజీనామా తక్షణం అమలులోకి వస్తుంది. రాష్ట్రపతికి, ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణాలో వారి మద్దతు తనకు స్ఫూర్తినిచ్చిందని వ్యాఖ్యానించారు. ఆరోగ్యానికి తగు ప్రాదాన్యత ఇవ్వాల్సి ఉంది. వైద్యుల సలహా మేరకు పదవి నుంచి వైదొలుగుతున్నానని ఆయన తమ ప్రకటనలో తెలిపారు. ఉప రాష్ట్రపతి కార్యాలయం నుంచి రాజీనామా ప్రకటన వెలువడింది. ఇన్నేళ్ల తమ పదవికాలంలో తనకు మంత్రి మండలి నుంచి, ఎంపిల నుంచి ఇతరుల నుంచి అందిన సహాయసహకారాలు ఎనలేనివి అని, ఇవి చిరకాలం గుర్తుంటాయని చెప్పారు.



## బాలీవుడ్‌లో శ్రీలీల జోరు

పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన శ్రీలీల.. ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టింది. ఈ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ముద్దుగుమ్మ పేరు మారుమోగింది. దీంతో ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒక్క ఏడాదిలోనే ఏకంగా అరడజనుకుపైగా సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఆ తర్వాత ఆమె నటించిన స్కంద, ఆదికేశ, ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అవకాశాలు తగ్గిపోయాయి. వరుసగా ప్లాపులతో సతమతమవుతున్న టైంలోనే పుష్ప 2 చిత్రంలో కిస్సిక్ అంటూ స్పెషల్ పాటతో ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగులో రవితేజతో మాస్ జాతర, పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. ఇటు తెలుగులో చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది.

# సైయారా రివ్యూ

బాలీవుడ్ దర్శకుడు మోహిత్ సూరి డైరెక్షన్‌లో తెరకెక్కిన లేటెస్ట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం 'సైయారా' నేడు థియేటర్లలో రిలీజ్ అయింది. అహాన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుంటుందో ఈ రివ్యూలో చూద్దాం. ప్రేమలో విఫలమైన వాణి బత్రా(అనీత్ పడ్డా) డిప్రెషన్‌లోకి వెళ్తుంది. మ్యూజిక్ సెన్సేషన్ అవ్వాలని పరితపించే క్రిష్ కపూర్(అహాన్ పాండే) తన లక్ష్యం కోసం ఎంతో ప్రయత్నిస్తుంటాడు. ఓ ఉద్యోగంలో చేరిన వాణి తనకు ఎంతో ఇష్టమైన రైటింగ్స్‌ను ఓ పుస్తకంలో రాసుకుంటుంది. కట్ చేస్తే.. క్రిష్ కపూర్‌కు వాణి ఓ పాటను రాసి ఇస్తుంది. ఈ క్రమంలో క్రిష్, వాణి ప్రేమలో పడతారు. ఓ ఘటన కారణంగా తనకు వచ్చిన అవకాశాన్ని వదులుకుంటాడు క్రిష్. ఈ క్రమంలో వాణికి ఓ జబ్బు ఉందని డాక్టర్లు వెల్లడిస్తారు. మరి వాణి కోసం క్రిష్ తనకు ఎంతో ప్యాషన్ అయిన మ్యూజిక్‌ను వదిలేస్తాడా..? వాణికి వచ్చిన జబ్బు ఏమిటి..? దాని కారణంగా వారిద్దరు విడిపోతారా..? చివరకు ఏం జరుగుతుంది..? అనేది సినిమా కథ. మోహిత్ సూరి సినిమా అనగానే అందులోని లవ్ మనకు గుర్తుకు వస్తుంది. ప్రేమను మరింత బలంగా, లోతుగా చూపెట్టడంలో మోహిత్ సూరి స్పెషల్. గతంలో ఆయన తెరకెక్కించిన 'ఆషికీ 2' తరహా లైన్‌లోనే ఈ కథను కూడా రాసుకున్నాడు. కానీ, దీనికి ఆయన వేరే ట్రీట్మెంట్ ఇచ్చారు. ఒకరు జీవితంలో గెలవాలని ప్రయత్నిస్తారు.. ఒకరు ప్రేమలో విఫలమై బాధపడుతుంటారు.. ఇలాంటి ఇద్దరి మధ్య ప్రేమ చిగురిస్తే అది ఎంత గాఢంగా ఉంటుందనేది మనకు ఈ సినిమాలో చూపెట్టారు. ఇక రొమాంటిక్ చిత్రాలకు కావాల్సిన మెలో డ్రామా ఈ సినిమాలోనూ పుష్కలంగా ఉండేలా మేకర్స్ చూసుకున్నారు. దానికి తగ్గట్టుగానే ఈ సినిమాలో యూత్‌ను ఆకట్టుకునేలా సాంగ్స్ కూడా ఉన్నాయి. రొమాంటిక్ సీన్స్‌ను కూడా చక్కగా ప్రజెంట్ చేశారు. కథతో పాటు వచ్చే సాంగ్స్ ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంటాయి. ఇష్టమైన వారికి కష్టం వస్తే వారి వెంట నిలబడాలనే పాయింట్‌ను ఇద్దరి జీవితాల్లో చూపెట్టిన కోణం బాగుంది. అదే విధంగా తమకు ఇష్టమైన వారు ఎదుగుతుంటే, దాని కోసం ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారు అనే పాయింట్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఇక హీరోహీరోయిన్ మధ్య వచ్చే ఎమోషనల్ సీన్స్‌లో వారి నటన ప్రేక్షకులను కట్టిపడేస్తుంది. ఇలాంటి రొమాంటిక్ డ్రామాలకు కథలో బలం చాలా అవసరం. ఈ సినిమాలో అది మిస్ అయినట్లు కనిపిస్తుంది. కేవలం రొమాన్స్, ఎమోషన్‌తో





ప్రేక్షకులను థియేటర్లలో కూర్చోబెట్టలేం. ఈ చిత్ర కథను ఇంకా బలంగా రాసుకుని ఉండాల్సింది. స్క్రీన్ ప్లే పై మేకర్స్ జాగ్రత్త వహించాల్సింది. ఫస్ట్ హాఫ్‌లోని పలు సీన్స్ ప్రేక్షకులను విసిగిస్తాయి. చాలా స్లోగా సాగే పేస్ వారి సహనాన్ని పరీక్షిస్తుంది. సెకండాఫ్‌లోనూ డ్రామా ఎక్కువైందనిపిస్తుంది. కొన్ని సీన్స్ ప్రేక్షకులకు బోరింగ్‌గా అనిపిస్తాయి. ఇలాంటి సీన్స్ చాలా సినిమాల్లో చూశామనే భావన కలుగుతుంది. సినిమాలో మిగతా పాత్రలను ఇంకా బలంగా చూపెట్టాల్సింది. ముఖ్యంగా హీరో తండ్రి పాత్రకు ఇంకాస్త ప్రాధాన్యత ఇస్తే బాగుండేది. సినిమాలోని కొన్ని సాగదీత సీన్స్ ప్రేక్షకులను మెప్పించవు. బీజీఎం వర్క్ కూడా రిపీటెడ్‌గా ఉండటం ప్రేక్షకులను విసిగిస్తుంది. దర్శకుడు మోహిత్ సూరి తనదైన మార్క్ రొమాంటిక్ కథతో మరోసారి ఆకట్టుకునే ప్రయత్నం చేశాడు. అయితే, ఈసారి ఆయన కొంతవరకు మాత్రమే సక్సెస్ అయ్యారు. కథలో బలం లేకపోవడంతో ఆయన అనుకున్న స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. సినిమాటోగ్రఫీ వర్క్ బాగుంది. చాలా సీన్స్ చక్కగా చూపెట్టారు. సంగీతం ఈ సినిమాకు మేజర్ బలంగా నిలిచింది. ప్రేక్షకులు ప్రతి పాటను ఎంజాయ్ చేస్తారు. ఎడిటింగ్ వర్క్ ఇంకా బెటర్‌గా ఉండాల్సింది. చాలా సీన్స్‌ను ట్రిమ్ చేసి ఉండాల్సింది. నిర్మాణ విలువలు పర్వాలేదు. ఓవరాల్‌గా చూస్తే 'సైయారా' చిత్రం మోహిత్ సూరి మార్క్‌తో తెరకెక్కినా ఏదో వెలితి ఉన్నట్లుగా ప్రేక్షకులు ఫీల్ అవుతారు. ఈ సినిమాలో రొమాంటిక్ డ్రామా, సాంగ్స్, నటీనటుల పర్ఫార్మెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. అయితే, స్లోగా సాగే స్క్రీన్ ప్లే, పలు ల్యాగ్ సీన్స్, కథలో బలం లేకపోవడం వంటివి ఈ చిత్రానికి మైనస్. రొమాంటిక్ డ్రామాలను ఇష్టపడేవారు ఈ సినిమాను తక్కువ అంచనాలతో చూడటం బెటర్.

## ఢాకాలో స్కూల్‌పై కూలిన విమానం.. 27కు పెరిగిన మృతుల సంఖ్య

బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం సోమవారం ఢాకాలోని ఓ స్కూలు భవనం పై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం మేరకు ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 27కు పెరిగింది. వారిలో 25 మంది చిన్నారులు కాగా, ఇద్దరు టీచర్లు. మరో 171 మంది గాయపడ్డారు. 'శిక్షణ విమానం కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 27కి చేరింది. వారిలో 25 మంది విద్యార్థులే' అని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్ మహమ్మద్ యూనస్ సలహాదారు సైదుర్ రెహమాన్ తెలిపారు. ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో గల మైల్‌స్టోన్ పాఠశాల, కళాశాలపై చైనా తయారీ ఎఫ్-7 శిక్షణ విమానం కూలిపోయింది. తరగతులు జరుగుతున్న



సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం కూలిపోయిన తర్వాత మంటలు చెలరేగి దట్టమైన పొగ వ్యాపించిన దృశ్యాలు టెలివిజన్‌లో ప్రసారమయ్యాయి. క్షతగాత్రులను నగరంలోని ఆరు దవాఖానాలకు సహాయక సిబ్బంది తరలించారు. బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన ఎస్-7 శిక్షణ విమానం ఢాకాలోని ఉత్తరలో కూలిపోయిందని, మధ్యాహ్నం 1.06 గంటలకు విమానం టేకాఫ్ అయిందని సైన్యానికి చెందిన ప్రజా సంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

## ప్రవాస క్రైస్తవ పాస్టర్లకు ఖతర్ నుండి విముక్తి

ఖతర్ దేశంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా మతప్రచారం చేస్తున్నారనే అభియోగంపై పోలీసులు అదుపులోకి తీసుకున్న 9 మంది ప్రవాస క్రైస్తవ పాస్టర్లకు ఊరట లభించింది. వీరిలో ముగ్గురు ఏపీకి చెందిన వారు కాగా, దేశం విడిచి వెళ్లకుండా వీరిపై ఉన్న నిషేధాన్ని తొలగించడంతో వీరంతా ఖతర్ నుంచి విడుదలై స్వస్థలాలకు చేరుకున్నారు. పశ్చిమ గోదావరి, విజయనగరం, కృష్ణా జిల్లాలకు చెందిన ఈ ముగ్గురూ క్రైస్తవ ప్రముఖులే. వీరిలో ఇద్దరు ఒక చర్చి వార్షికోత్సవ సభకు, మరొకరు వ్యక్తిగత పనిపై ఖతర్‌కు వచ్చి, ఒక చర్చికి వెళ్తుండగా పోలీసులు ఏప్రిల్ 27న అరెస్ట్ చేశారు. అనంతరం, జూలై 4న విడుదల చేశారు. కానీ దేశం విడిచి వెళ్లకుండా నిషేధం విధించారు. ఖతర్‌లోని సామాజిక సేవకుడు, కడప జిల్లా ప్రముఖుడైన మనీష్ రెడ్డి అరుణ్ వీరి కేసును భారతీయ ఎంబసీ సాయంతో పరిష్కరించారు.







## మహారాష్ట్రలో ఘటన వివాహేతర సంబంధం కారణంగా హత్య

మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా నలసోపర ప్రాంతంలోని సాయి వెల్ఫేర్ సొసైటీలో సినీ ఫక్కీలో ఓ దారుణ హత్య వెలుగు చూసింది. 28 ఏళ్ల కోమల్ చవాన్ తన భర్త విజయ్ చవాన్‌ను ప్రియుడు మోనుతో కలిసి హత్య చేసి, మృతదేహాన్ని ఇంటి గదిలోని టైల్స్ కింద పాతిపెట్టింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.విజయ్ చవాన్ కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో అతని సోదరులు అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విజయ్ ఇంటికి వచ్చి పరిశీలించగా, ఇంట్లోని కొన్ని టైల్స్ దెబ్బతిని, వాటి రంగు మిగతా వాటికి భిన్నంగా ఉండటం గమనించారు. దీంతో అనుమానం వచ్చి ఆ టైల్స్‌ను తొలగించగా, దుర్వాసనతో పాటు మృతదేహం బయటపడింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, అది విజయ్ చవాన్ మృతదేహమని నిర్ధారించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో కోమల్ చవాన్ నేరాన్ని దాచడానికి వినూత్న పద్ధతిని అనుసరించినట్లు తేలింది. బాత్రూమ్ మరమ్మతులు చేయాల్సి ఉందని, అందుకే టైల్స్ తొలగిస్తున్నట్లు పొరుగువారికి చెప్పి నమ్మబలికింది. కోమల్, విజయ్‌లకు ఎనిమిదేళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. కొంతకాలంగా కోమల్, మోనుల మధ్య అఫైర్ నడుస్తోందని స్థానికులు వెల్లడించారు.ఈ హత్యలో కోమల్‌తో పాటు ఆమె ప్రియుడు మోను కూడా పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. 'దృశ్యం' సినిమాలో మృతదేహాన్ని దాచిన తీరును అనుకరిస్తూ ఈ నేరం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు కోమల్, మోనులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు.





## భారత్‌లో ఫిడే చెస్ వరల్డ్ కప్

ఫిడే చెస్ ప్రపంచకప్‌నకు భారత్ ఆతిథ్యమివ్వబోతున్నది. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లో జరుగనున్న ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుందని ఈ మేరకు ఫిడే సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. 'ప్రతిష్టాత్మక ఫిడే చెస్ ప్రపంచకప్ భారత్‌కు రాబోతుంది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు నిర్వహించనున్న ఈ టోర్నీలో ప్రపంచ అత్యుత్తమ చెస్ ప్లేయర్లు పాల్గొననున్నారు. 2026 ఫిడే క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించేందుకు ఈ టోర్నీ ఎంతో కీలకం' అని ప్రకటనలో పేర్కొంది.





## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశా లు నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసి ద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పార్టీ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఎంపిలు, జెడ్‌పి చైర్మన్లు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నేతలు పాల్గొనాలని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలుచేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా వేధిస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనాన్ని తెలియచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలని పేర్కొన్నారు.